بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 21.06.2024 (Telugu)**

# బనూ నజీర్ యుద్ధ సంఘటనలు, పరిస్థితుతుల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 21.06.2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ۬ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

గత ఖుత్బాలో యూదుల తెగ బనూ నజీర్ కుట్రల ఫలితంగా దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య గురించి ప్రస్తావన జరుగుతుండెను. ఏ విధంగా అల్లాహ్ తఆలా వారి కుట్రలను విఫలం చేశాడో అనే వివరాలను ఇప్పుడు ప్రస్తావింతును. దీని గురించి ఇట్లు వ్రాయబడెను. ఈ కుట్ర గురించి దైవవాణి ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. ఆయా వివరాలు ఇట్లు ప్రస్తావించబడెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై పెద్ద రాయిని విసిరి వేయుటకు అమర్ బిన్ హజ్జాష్ ఇంటి పైకి చేరుకొనెను. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సువార్త వాణి ద్వారా యూదుల కుట్ర గురించి తెలుపబడెను. వారు స.అ.స. తక్షణమే తమ స్థానం నుండి నిలబడి ఏదో అత్యవసర పని ఉన్నట్లే అక్కడి నుండి వెళ్లిపోయిరి. వారెంతో వేగంగా మదీనాకు చేరుకొనిరి. వారు స.అ.స. ఏదో అత్యవసర పని కొరకు వెళ్ళారని వారి స.అ.స. అనుచరులు భావించిరి. కాని ఆలస్యం అయినందున అనుచరులు చింతిస్తు వారి స.అ.స.ను అన్వేషించుటకు బయలు దేరిరి. వారు స.అ.స.ను మదీనాలో ప్రవేశిస్తుండగా నేను చూశానని మదీనా నుండి వస్తున్న ఒక వ్యక్తి అనుచరులకు తెలిపెను. కావున అనుచరులు (రజి) వెంటనే వారి స.అ.స. వద్దకు చేరుకొనిరి. బనూ నజీర్ చేసిన కుట్ర గురించి వారు స.అ.స. అనుచరులకు అప్పుడు తెలియజేసిరి.

మరో పక్క యూదులు వారి స.అ.స.ను హత్య చేయుటకు, అనుచరులను బంధించుటకు పరస్పరం మాట్లాడుకుంటుండగా మదీనా నుండి వచ్చిన ఒక యూదుడు ఈ విషయంను విని ఇట్లనెను. వారి స.అ.స.ను మదీనాలో ప్రవేశిస్తుండగా నేను చూశాను. కావున యూదులు ఆశ్చర్యానికి గురైరి. మరొక్క చరిత్రకారుడు దీని గురించి ఇట్లు వ్రాసెను. వారు స.అ.స. సువార్తవాణి ఆదేశం మేరకు త్వరగా వెళ్లిపోయిరి. వారు స.అ.స. అనుచరులకు ఏమియును చెప్పకపోవడానికి కారణం వారికెలాంటి ప్రమాదం లేకుండెను. యూదులు వారి స.అ.స.ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకినిరి. అందుకే వారు

(రజి) త్వరగా నన్ను అన్వేషిస్తు వస్తారని కూడ వారు స.అ.స. పూర్తిగా సంతృప్తిగా కలిగి ఉండిరి. అప్పుడే ఈ సూక్తి అవతరించెనని చెప్తుంటారు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اذۡكُرُوۡا نِعۡمَتَ اللّٰهِ عَلَيۡكُمۡ اِذۡ هَمَّ قَوۡمٌ اَنۡ يَّبۡسُطُوۡۤا اِلَيۡكُمۡ اَيۡدِيَهُمۡ فَكَفَّ اَيۡدِيَهُمۡ عَنۡكُمۡ
وَاتَّقُوا اللّٰهَ ؕ وَعَلَى اللّٰهِ فَلۡيَتَوَكَّلِ الۡمُؤۡمِنُوۡنَ

అనగా ఓ విశ్వాసులారా! ఒక జాతి వారు మీపై అత్యాచారము జరుపుతున్నప్పుడు వారిని అరికట్టి అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును మీరు జ్ఞాపకముంచుకొనుము. అల్లాహ్ ధర్మమును పాటింపుము. విశ్వాసులు అల్లాహ్‌నే నమ్మవలెను.

హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) దీని గురించి ఇట్లు వ్రాశారు. యూదులు బాహ్యంగా వారు స.అ.స. వచ్చినందుకు సంతోషంను వ్యక్తపరిచినారు. కాని వారి స.అ.స.ను హత్య చేయుటకు ఇదే మంచి అవకాశమనే అభిప్రాయానికి వచ్చిరి. యూదులలోని ఒక వ్యక్తి అయిన సలామ్ బిన్ మిష్కమ్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తు ఇట్లనెను. ఇది తిరుగుబాటు చర్య అవుతుంది. మనం హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధమగును. కాని ఆ యూదులు అతని మాటను ఒప్పుకోలేదు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లిపోయిన తర్వాత యూదులు తమ చర్యలపై పశ్చత్తాపపడ్డారు. అప్పుడు ఒక యూదుడు కనానా బిన్ సువైర లేదా సూర్య ఇట్లనెను. తౌరాత్ ప్రమాణంగా! మీరు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేయదలచిన మోసం గురించి వారికి సమాచారం లభించదనే విషయం నిస్సందేహంగా నాకు తెలుసు. మీరు మోసం చేయాలని చూస్తున్న విషయం వారికి సువార్త వాణి ద్వారా తెలుపబడింది. నిశ్చయంగా వారు అంతిమ ప్రవక్త. చివరి ప్రవక్త హారూన్ సంతానం నుండి అవతరించవలెనని మీరు ఆశిస్తుండిరి. కాని అల్లాహ్ తఆలా తాను కోరిన చోట పంపించాడు. మనం చదువుతున్న పుస్తకాలలో తౌరాత్‌లో నిశ్చయంగా ఇట్లు వ్రాసి ఉంది. ఆ ప్రవక్త మక్కాలో జన్మించును. అతడు యస్రబ్ అనగా మదీనాకు వలస వెళ్లును. మన గ్రంథం తైరాత్‌లో ప్రస్తావించబడిన గుణములు మొత్తం వారి స.అ.స.లో మాత్రమే కనిపిస్తాయి. మీకు రక్తపాతం తప్ప ఏమియును మిగలనట్లు నేను చూస్తున్నాను. మీరు మీ ధనము, ఆస్తులు, పిల్లలను ఏడుస్తున్న స్థితిలో వదిలి వెళ్లుతారు. మీరు నా రెండు విషయాలను నమ్మినచో మీకు మేలు కలుగును. ఒకటి: మీరు ఇస్లాంను స్వీకరించి మహా ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా మారండి. అప్పుడు మీ ధనము, మీ సంతానం సురక్షితంగా వుండును. మీరు వారి ఉత్తమ స్థాయి గల అనుచరులలో పరిగణింపబడుతారు. రెండవ విషయం ఏమనగా మీరు నిరీక్షించండి. మీరు నగరంను విడిచి వెళ్లాలని త్వరలో వారు మిమ్ములను ఆదేశింతురు. అప్పుడు మీరు అవునని అనవలెను. తద్వారా వారు మీ ప్రాణాలు, ధనమును స్వాధీనం చేసుకోరు. మీ ధనము, ఆస్తులను మీ కొరకు వదిలి పెట్టుతారు. ఇందుకు మేము సిద్ధంగా ఉన్నామని యూదులు బదులిచ్చిరి. మదీనాకు చేరుకున్న తర్వాత యూదులు మదీనాను వదిలి వెళ్లిపోవాలని దైవ ప్రవక్త స.అ.స. ఆదేశించిరి. కాని వారు ఈ ప్రతిపాదనను

తిరస్కరించి పోటీకి సిద్ధమైరి.

దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాసిరి. వారు స.అ.స. ఔస్ తెగకు చెందిన ఒక నాయకుడు అనగా ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి)ను పిలిపించుకొని ఇట్లు సూచించిరి. బనూ నజీర్ దగ్గరు వెళ్లి ఈ విషయం గురించి వారితో చర్చించుము. వారికి ఇట్లు తెలుపుము. మీరు మీ దుష్కార్యాలలో హద్దులు మీరిపోయారు. మీ తిరుగుబాటు తీవ్రస్థాయికి చేరినది. కావున ఇక మీదట మీరు మదీనాలో నివసించుట సమంజసం కాదు. కనుక మదీనాను విడిచి మరెక్కడికైనా వెళ్లి నివాసముండగలరు. ఇందుకు వారికి వారు స.అ.స. పది రోజుల గడువు విధించారు. ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి) వారి వద్దకు వెళ్లినప్పుడు యూదులు చాలా గర్వంగా వ్యవహరించారు. మేము మదీనాను విడిచి వెళ్లం, మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండని ముహమ్మద్ స.అ.స.కు చెప్పమని సమాధానమిచ్చిరి. యూదుల ఈ సమాధానం మహా ప్రవక్త సల్లల్లాము/ అలైహి వసల్లంనకు తెలియగా వారు స.అ.స. నిస్సంకోచంగా ఇట్లనిరి. అల్లాహు అక్బర్ యూదులు యుద్ధంనకు సిద్ధంగా ఉన్నారు.

అనంతరం సన్నాహాలు చేసుకోవాలని వారు స.అ.స. ముస్లింలను ఆదేశించిరి. ఇలా వారు స.అ.స. అనుచరుల ఒక బృందంను తీసుకొని బనూ నజీర్‌కు వ్యతిరేకంగా మైదానంలోకి చేరుకొనిరి. బనూ నజీర్ ప్రజలు ముస్లింలకు పోటీగా బయట మైదానానికి రాకుండా కోటలలో ఉండి తలుపులు మూసుకొని కూర్చొనిరి. ఈ సందర్భంగా సలాం బిన్ మిష్కమ్ ఇట్లనెను. వారు అల్లాహ్ తఆలా సత్యమైన ప్రవక్త అని మనకు కూడ తెలుసు. వారి గుణములు మన వద్ద ఉన్నాయి. వారిని అనుసరించనిచో మనం వారితో అసూయ పడుతున్నట్లు అగును. ఎందుకనగా ప్రవక్తుత్వం హారూన్ వంశం నుండి బయటికి వెళ్లింది. రండి! వారు స.అ.స. ఇస్తున్న శాంతిని స్వీకరిద్దామ్, వారి నగరంను విడిచి వెళ్దాం, లేనిచో మనం మన దేశం నుండి బహిష్కరణకు గురవుతాం. మన ధనం, గౌరవం అంతమైపోతాయి. మన పిల్లలు ఖైదీలైతారు, మన వీర యువకులు హత్యకు గురవుతారు. సలాం బిన్ మిష్కమ్ చెప్పిన ఈ మాటలను యూదులెవరు పట్టించుకోలేదు.

ఈ రాష్ట్రంలో ఉంటున్న ఈ దుష్టులు నేరుగా హత్యా ప్రణాళికలను రచించుకొని ఇప్పుడు వీరు పశ్చత్తాపం వ్యక్త పరిచే బదులు ఆయుధాలు ధరించి యుద్ధంను ప్రకటించిరి. కావున పెద్ద రక్తపాతం నుండి రక్షించుటకు, మదీనా రక్షణ కొరకు ఈ తిరుగుబాటుదారులను దండించుటకు, వారి ఆగడాలను అరికట్టుటకు అప్పుడు రాష్ట్ర పాలకునిగా ఉన్న మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యూదులకు విరుద్దంగా యుద్ధం కొరకు మైదానానికి చేరుకొనిరి.

వారు స.అ.స. తమ తర్వాత ఇబ్నె మక్తూమ్‌ను ఇంచార్జిగా నియమించిరి. మదీనా నుండి బయలు దేరి బనూ నజీర్ నగరంను చుట్టుముట్టిరి. ఈ సైన్యంనకు అధ్యక్షునిగా హజ్రత్ అలీ (రజి)ను నియమించిరి. మరో కథనం ప్రకారం హజ్రత్ అబూబక్ర్ (రజి)ను నియమించిరి. సారాంశమేమనగా యూదులను చుట్టిముట్టి అల్లాహు అక్బర్ అని నినాదాలు చేస్తుండగా ఈ రాత్రి గడిచినిది. తుదకు వేకువ జామున హజ్రత్ బిలాల్ (రజి) ఫజ్ర్ నమాజ్ కొరకు అజాన్ ఇచ్చిరి. అప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది మంది అనుచరులతో మరల సైన్యంలోకి చేరుకొనిరి. వారి స.అ.స.

వెంట ఉన్న అనుచరులు మరియు వారు స.అ.స. ఫజ్ర్ నమాజ్ సలిపిరి. యూదులలోని ఒక వ్యక్తి పేరు అజ్‌బక్ ఉండెను. అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారంను లక్ష్యంగా చేసుకొని ఒక బాణం విసిరెను. ఆ బాణం గుడారంనకు తగిలెను. వారు స.అ.స. ఆ గుడారంను తీసి విల్లుకారులకు అందకుండా దూరంగా ఏర్పాటు చేయాలని ఆదేశించిరి. ఇదే రోజులలో ఒక రోజు రాత్రి పూట ఇషా సమయంలో హజ్రత్ అలీ (రజి) సైన్యంలో కనిపించలేదు. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ (రజి) ఎక్కడా కనిపించడం లేదని అనుచరులు వేడుకొనిరి. వారు స.అ.స. ఇట్లనిరి. వారి గురించి చింతించకండి! ఎందుకనగా వారు (రజి) మీకు చెందిన ఒక పని మీద వెళ్లారు. అప్పుడే అజ్‌బక్ అనే వ్యక్తి తల నరికి పట్టుకొని హజ్రత్ అలీ (రజి) వచ్చిరి. ఈ వ్యక్తి బాణమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారంనకు తగిలెను.

ముస్లింల ఒక పెద్ద నాయకున్ని హత్య చేయాలని అతడు దాక్కుని ప్రయత్నిస్తున్నప్పుడే హజ్రత్ అలీ (రజి) అతని కొరకు ఎదురు చూస్తూ కూర్చొనిరి. అతని వెంట ఒక బృందం కూడ ఉండెను. హజ్రత్ అలీ (రజి) అతనిపై దాడి చేసి అతన్ని హతమార్చిరి. అతని వెంట ఉన్న వ్యక్తులందరు పరారైరి. హజ్రత్ అలీ (రజి) వెంట పది మందిని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిరి. వారిలో హజ్రత్ దుజానా (రజి) మరియు హజ్రత్ సహ్ల్ బిన్ హునైఫ్ కూడ ఉండిరి. అజ్‌బక్ వెంట ఉండి హజ్రత్ అలీ (రజి)ను చూసి పారిపోయిన ప్రజలను వారు పట్టుకొనిరి. అనుచరుల ఈ జమాఅత్ వారందరిని హతమార్చెను. ఈ బృందంలో పది మంది ఉండిరని కొందరు ఉలమాలు వ్రాశారు. అనుచరులు వారిని హత్య చేసి వారి తలలను తీసుకొని వచ్చిరి. అనంతరం వారి తలలను వివిధ బావులలో పడవేయడం జరిగింది. మరొక కథనం ప్రకారం ఆయా తలలను బనూ ఖత్మ బావులలో పడవేయాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు.

మిగతా వివరాలు తర్వాత ప్రస్తావింతును ఇన్‌షాఅల్లాహ్.

ఖుత్బా సానియా తర్వాత మస్జిద్‌లో బా జమాఅత్ (సామూహిక) నమాజ్ చదువుట గురించి హుజూరె అన్వర్ ఇట్లనిరి. మీరు నమాజ్ కొరకు వరుసలలో నిలబడినప్పుడు భుజాలను కలుపుకొని నిలబడడం లేదని నాకొకరు తెలిపినారు. ఇక కోవిడ్ కాలం గడిచి పోయింది. వరుసలలో నిలబడినప్పుడు భుజాలను కలుపుకొని నిబడవలెను.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*